క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర : కోదండాపురం 132 సబ్‌స్టేషన్ నుంచి ప్రభుత్వ నీటిసరఫరా పంపింగ్ స్టేషన్ సుంకిశాల వరకు విద్యుద్దీకరణ పనులు చేపడుతున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ దాసయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.00గంటల నుంచి సాయంత్రం 6.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు పోతునూరు, పోతునూరు బీసీ కాలనీ, సంగారం వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కట్ల సాయి కొద్ది రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించాడు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లింగయ్య యాదవ్, నాయకులు బుర్రి రాంరెడ్డి, కుసిరెడ్డి సంతోష్‌రెడ్డి, సతీష్, సురేష్, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు ప్రజలు నమ్మరు


బీజేపీలో చేరిన వారితో నివేదితారెడ్డి

పెద్దవూర : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత మాటలు ప్రజలు నమ్మరని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జయరంతండా బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పార్టీ కండుక కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మ, జగన్, శంకర్, జగన్, మట్టారెడ్డి, శంకర్, నర్సింహా, విజయ, శ్రీరాములు పాల్గొన్నారు.

శ్రీకాంత్ మృతి సీపీఐకి తీరని లోటు


నివాళులర్పిస్తున్న సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

చింతపల్లి : ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు వట్టికోటి శ్రీకాంత్ మృతి సీపీఐకి తీరని తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్‌లు అన్నారు. బుధవారం నేరెడుగొమ్ము మండలం గుర్రపుతండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వట్టికోటి శ్రీకాంత్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీపీఐ, ఏఐఎస్ఎఫ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్టాలిన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్, సీపీఐ సీనియర్ నాయకులు యుగేందర్‌రావు, మండల కార్యదర్శి వెంకటయ్య, రామస్వామి, పాండురంగారావు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వివిధ రంగాల వ్యాపారస్తులు, వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గత పాలకులు రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని చందాలు వసూలు చేయడం లాంటి దుర్మార్గపు పనులు చేశారని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతేనని ఆయన ఆరోపించారు. రఘువీర్‌రెడ్డిని లక్షకు పైగా మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు నరసింహారెడ్డి, నరసింహ, వెంకటేష్, రేణుకా నారాయణ, వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటికి తిరిగి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గాయం ఉపేందర్ రెడ్డి, దైద సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్‌నేత అన్నారు. గురువారం పట్టణంలోని 29, 30, 31, 32 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలు, మోయిస్, జావిద్, అలగడప గిరిధర్, గాదె రవీందర్‌రెడ్డి, సోమిదేవి, కట్టా నాగరాజు, పసుపులేటి శేఖర్, రంజిత్, ఉదయ్, పర్వేజ్, ఇమ్రాన్, షబ్బీర్, బైరెడ్డి శ్రీను, సురేష్, శివ, పాల్గొన్నారు.

నిడమనూరు : ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మండలాధ్యక్షుడు యడవెల్లి రంగశాయిరెడ్డి అన్నారు. గురువారం మండలంలో నాన్ ఆయకట్టులోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో నాయకులు సత్యం, శ్రీనివాసరెడ్డి, మారయ్య, మట్టారెడ్డి, వెంకటరమణ, మల్లేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని బంకాపురంలో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ ఉన్నం శోభసత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్


మిర్యాలగూడ : గూడూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ : ప్రచారం చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ నేత

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాంగ్రెస్ పార్టీ నలగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోరుతూ గురువారం మండలంలోని అల్వాలలో తాజా మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి సైదులు, కోటేష్ పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర పత్రాలను పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదంజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముందుగా మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, రవి కుమార్, పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలకొండ మోహన్‌రావు, కౌన్సిలర్లు రామకృష్ణ పాల్గొన్నారు.

డిండి : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం మండలంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల కాశన్న, రాములు, లక్ష్మారెడ్డి, భీముడు నాయక్, లక్ష్మారెడ్డి, వెంకటేష్, మల్లేష్, సలయ్య, లక్ష్మణ్, విజయ్‌కుఆమార్, షకిల్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

పెద్దవూర : ఇండియా కూటమి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏడుకొండలు, వెంకటయ్య, లక్ష్మయ్య, రాములు, సతీష్ పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని చిత్రియాల, పెద్దమూల, బుడ్డోనితండా, రేకులగడ్డ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జాలె నర్సింహారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ బుజ్జి, నాయకులు నాగేశ్వర్‌రావు, సోమాణి, రమేశ్ పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా


రఘువీర్‌రెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ కృష్ణారెడ్డి

నాగార్జునసాగర్ : పార్లమెంట్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీకు అండగా ఉంటానని నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి అన్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిని నాగార్జునసాగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పార్టీ కండువాను కప్పి ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా తన నివాసానికి వచ్చిన ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనను దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపాలన్నారు. సాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులంతా కాంగ్రెస్‌లో చేరారని, ఈ ఎన్నికల్లో 90శాతం ఓట్లు తనకు వేసేలా కృషి చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారం, మంత్రి అండదండలతో నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగ మార్గం సంవత్సరం లోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నాగార్జునసాగర్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సఘాల నాయకులు గురువారం మాజీమంత్రి కుందూరు జానారెడ్డి, ఆయన తనయుడు కాంగ్రెస్ పార్టీ న్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో, అనంతరం ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయిన వారికి గత ప్రభుత్వం 58, 59 జీఓ ప్రకారం కొంతమందిని సొంతింటి కల నెరవేర్చిందన్నారు. ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకోని ఎదురుచూస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందరికి సొంతిల్లు కల నెరవేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు అయిపోగానే వెంటనే అందరికీ సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటామని జానారెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు ఇక్బాల్ మొహిద్దీన్, హరినాథ్, లూథర్, కోటేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, జాకబ్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి


హాలియా : ఇబ్రహీంపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు


త్రిపురారం : కంపాసాగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

హాలియా : ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, మన్నె రంజిత్ యాదవ్ అన్నారు. బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు చెన్ను వెంకటనారాయణ రెడ్డి, మహిళా మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు దేవి, బూత్ అధ్యక్షుడు జగదీశ్, కోఆర్డినేటర్ మనోహర్, విక్రమ్, కృష్ణ, లక్ష్మణ్, రవి, యశ్వంత్, మహేశ్ పాల్గొన్నారు.

మోదీతోనే అవినీతిరహిత పాలన

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మోదీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ యాదవ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండలో బీజేపీ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చల్లమల్ల వెంకట్‌రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెండె అనిల్ కుమార్, నాయకులు మెండె భిక్షమయ్య, సంతోష్, ముని, వెంకన్న, కిషోర్‌రెడ్డి, పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని బీజేపీ మహిళ మోర్చా జిల్లా నాయకురాలు నర్సింగ్ స్వాతి అన్నారు. గురువారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొణతాల పల్లి, కామరెడ్డిగూడెం, కంపాలపల్లి, కంపాసాగర్, అంజనపల్లి, త్రిపురారం, బొర్రాయి పాలెంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక


మిర్యాలగూడ : యాదగిరిరెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి జానారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెసలో చేరిన వారిలో బీఆర్ఎస్ రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగాల నిరంజన్‌రెడ్డి, వేములపల్లి జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మవెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మ గోవింద్‌తోపాటు పలువురు ఉన్నారు. అలాగే మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, ఎంసీపీఐయూ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో..

చింతపల్లి : మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఓరుగంటి యాదయ్య, గణేష్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదగిరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, శ్రీనివాస్, సదానందం, జహంగీర్, వెంకటయ్య, సిద్దిఖ్, రాదాకృష్ణ, సలీమ్, నర్సింహ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని ఇర్కిగూడెం గ్రామానికి చెందిన 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో పొరపాట్లకు తావు ఇవ్వొద్దు


మాట్లాడుతున్న నటరాజన్

దేవరకొండ : ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని స్పెషల్ కలెక్టర్ నటరాజన్ అన్నారు. దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన మూడో విడత శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను పరిశీలించిన ఆయన అధికారులు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్, అయూబ్, రాజశేఖర్, శ్రీనివాస్‌యాదవ్, శేఖర్, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

దేవరకొండ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని దేవరకొండ తహసీల్దార్ సంతోష్‌కిరణ్ అన్నారు. గురువారం దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకెళ్లాలన్నారు. ఇష్టపడి చదివి సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమావత్ రవి, ఆర్ఐ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ రామరాజు, అధ్యాపకులు కోటయ్య, ప్రభాకర్, రేణుక, మకట్ లాల్, ఆరీఫా, శివకృష్ణ, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం


దేవరరకొండ : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ దీమా వ్యక్తం చేశారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని తూర్పుపల్లి, పాత్లావత్ తండాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, టీవీఎస్ రెడ్డి, నరేందర్‌రావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, గోపాల్, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజసింహారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిద్దార్థ పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ఉన్న బీఆర్ఎస్

త్రిపురారం : రాష్ట్రంలో గిరిజనులకు అండగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం ఎంపీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బెజ్జికల్, మర్రిగూడెం, చెన్నాయిపాలెం, అల్వాలపాడు, సత్యంపాడు తండా, మాటూర్, రూప్లతండా, అప్పలమ్మగూడెం, లోక్య తండా, బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కృష్ణరెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రామాల్లో కార్నర్ సమావేశాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, వెంకటాచారి, శ్యాం సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుశీల్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఎమ్మార్పీఎస్–టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ కోరారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాలను విస్మరిస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

డిండి : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, పట్టణ అధ్యక్షుడు శ్రీను, సురేష్, తిర్పతయ్య, రణీదు, పెద్దయ్య, రాఘవాచారి, శ్రీశైలం, పాల్గొన్నారు.

వేములపల్లి : బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మండలంలోని సల్కునూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శోభన్‌బాబు ఎంపీటీసీ రాములమ్మవెంకన్న, వెంకటయ్య, జ్యోతినవీన్, శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని ఉల్సాయిపాలెంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోమిరెడ్డి, చిన్న, సైదా, శ్రీను నాయక్, శివ తదితరులున్నారు.

పనిచేసే వారిని గుర్తించి గెలిపించాలి


ప్రచారం చేస్తున్న చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టౌన్ : పనిచేసే వారిని గుర్తించి తమ అమూల్యమైన ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటును నోటుకు, మద్యానికి అమ్ముకోకుండా తన టెలిఫోన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు.

కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే బీఆర్ఎస్‌లో చేరిక


మిర్యాలగూడ : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు


త్రిపురారం : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాంచందర్ నాయక్

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేకనే కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రూప్లతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి సమక్ష్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆన్ఎస్‌లో చేరిన వారు భాస్కర్, బాల, భధ్య, బాషి, జగన్, నాగేశ్వరరావు, సక్రు, మంగ్తా, ధశరథ, రామకొటి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని తాళ్లగడ్డ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ గుడిసె దుర్గాప్రసాద్‌తోపాటు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. కొంతమంది పదవులు అనుభవించి పార్టీలు ఫిరాయించారని కార్యకర్తలు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, ఇలియాస్‌ఖాన్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కమ్లి భీమ్లానాయక్, అయోధ్య, వజ్రం, మాజీద్, కరీం, శ్రీను లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గంలో పటిష్టంగా బీఆర్ఎస్

త్రిపురారం : సాగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ పటిష్టంగా ఉందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భగత్ యాదవ్, మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ డబ్బులతో గెలవాలని చూస్తుందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రలోభాలకు లొంగకుండా మానసికంగా దృఢంగా ఉంటూ ఎన్నికల పూర్తయ్యేంత వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగే రోడ్ షోకు గ్రామాల నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయరాం నాయక్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, షేక్ దస్తగిరి, సుందర్ రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పక్కన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

బాధితుడికి ఎమ్మెల్సీ పరామర్శ

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని గర్కనట్‌తండాకు చెందిన బొడ్డుపల్లి రవీంద్రాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓజోన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం ఆస్పత్రికి వెళ్లి రవీంద్రచారిని పరామర్శించారు. చికిత్స అందుతున్న తీరు, ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ బాలు నాయక్, నాగార్జున పాల్గొన్నారు.